ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
23-01-2025
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 130 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి


2 లో

## సన్ పెట్రో కెమికల్స్ భారీ పెట్టుబడి

### విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందం

దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో తెలంగాణ ప్రభుత్వం మరో భారీ పెట్టుబడిని సాధించింది. రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సన్ పెట్రోకెమికల్స్ సంస్థ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్తు, సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ ఒప్పందంతో దాదాపు 7,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టులు రానున్నాయి. ఇప్పటి వరకు దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే...

తెలంగాణ ప్రభుత్వం మరో భారీ పెట్టుబడి సాధించింది. సన్‌పెట్రోకెమికల్స్ సంస్థ తెలంగాణలో రూ.45500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దాదాపు 7,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. దావోస్ పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బృందం పెట్టుబడిదారులతో భేటీ అవుతున్నారు. రాష్ట్రంలోని మౌలికసదుపాయాలు, పెట్టుబడి అవకాశాలను వ్యాపారవేత్తలకు తెలియజేస్తున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంత భారీ పెట్టుబడులను సాధిస్తుంది. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది.

## దావోస్ లో బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటీ



మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ తో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దావోస్ లో భేటీ అయ్యారు. ఏపీలో ఏర్పాటుచేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వామ్యం వహించాలని బిల్ గేట్స్ ను కోరారు.

జయభేరి, విజయవాడ :

మైక్రోసాఫ్ట్ అధినేత, ప్రపంచ ఐటీ దిగ్గజం బిల్ గేట్స్ తో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దావోస్ ప్రొమెనేడ్ మైక్రోసాఫ్ట్ కేఫ్ లో భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని సీఎం కోరారు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటుచేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వామ్యం వహించాలని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయాగ్నోస్టిక్స్‌ను ఏర్పాటు చేయడానికి బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరపున ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరారు. రాష్ట్రంలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకోసిస్టమ్‌ను నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్‌బోర్డ్‌ల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరపున నైపుణ్య సహకారాన్ని అందించాలని బిల్ గేట్స్‌ని కోరారు. దక్షిణ భారతంలో బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని, స్థానిక

...మిగతాది 2 లో



### ఈ నెల 28న నల్గొండలో బీఆర్ఎస్
## రైతు మహాధర్నా
### హైకోర్టు గ్రీన్ సిగ్నల్

బీఆర్ఎస్ రైతు మహా ధర్నాకు తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 28న నల్గొండలో సభ నిర్వహించడానికి అనుమతి ఇచ్చింది. నల్గొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో రైతు మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. బీఆర్ఎస్ రైతు మహా ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించకపోవడంతో ఆ పార్టీ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు ఈ నెల 28న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహాధర్నా

...మిగతాది 2 లో

## జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తాం



3 లో



- తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మీడియా పాత్ర ఎంతో కీలకం
- ఘనంగా మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2025 డైరీ ఆవిష్కరణ
- మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్క

తెలంగాణ రాష్ట్రములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇండ్లకు ప్రజాపాలన వచ్చాకా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. సమాజంలో నాలుగో స్థంభమైన మీడియాకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

▶▶ మొదటిపేజీ తరువాయి
▶▶ మొదటిపేజీ తరువాయి

## సన్ పెట్రో కెమికల్స్ భారీ పెట్టుబడి

రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సంస్థ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ మూడు ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3400 మెగావాట్లు. వీటికి 5440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావటం విశేషం. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీ తో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలు రాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్ లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్ కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని అన్నారు. తమ ప్రభుత్వం జరిపిన సంప్రదింపులు, తమ చర్చలు ఫలించాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇంత భారీ పెట్టుబడుల ఒప్పందం సాధించటం ఆనందంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తాము చేపట్టబోయే ప్రాజెక్టు తెలంగాణలోనే కాకుండా దేశంలోనే అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని సన్ పెట్రో కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ సాంఘ్వీ ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పెట్టుబడుల గమ్య స్థానంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం గర్వంగా ఉందన్నారు.

## రైతు మహాధర్నా

కార్యక్రమానికి అనుమతినిచ్చింది. మహా ధర్నాలో బీఆఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు ముఖ్యనేతలు, రైతులు పాల్గొననున్నారు. "నల్గొండలో బీఆర్ఎస్ మహాధర్నాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రకాలుగా అడ్డుకోవాలని చూసినా చివరికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో బీఆర్ఎస్ రైతు మహాధర్నా జరగనుంది." అని బీఆర్ఎస్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ నెల 21న నల్లగొండలో బీఆర్ఎస్ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే. ఈ సభకు నల్గొండ జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ, జిల్లాలో గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమని పోలీసులు ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు రైతు ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ పై విచారణ చేపట్టిన ధర్మాసనం బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

**బీఆర్ఎస్ అంటే భారత రైతు సమితి కూడా -కేటీఆర్**

"రుణమాఫీ, రైతుబంధు, ఆరు గ్యారెంటీల గురించి గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము కాంగ్రెస్ నాయకుల దగ్గర ఉందా?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. "బీఆర్ఎస్ అంటే కేవలం భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదు.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ అన్నారు. రైతుల పట్ల కేసీఆర్ కు ఉన్న ప్రేమ, ఆర్తి ప్రస్తుత కాంగ్రెస్ పాలకుల్లో మచ్చుకైనా కనిపించడం లేదు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్న పెద్దల మాటను వందకు వంద శాతం నమ్మి అందుకు తగ్గట్టుగానే 65 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా ఆధారపడిన వ్యవసాయరంగ సంక్షేమానికి కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలను అమలుచేశారు. రైతు బంధు, రుణమాఫీ పేరుతో లక్ష కోట్ల రూపాయలను నేరుగా 70 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక ముఖ్యమంత్రి భారత దేశ చరిత్రలో కేసీఆర్ ఒక్కరే" కేటీఆర్... "రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, భూమి శిస్తు రద్దు, నీటి తీరువ రద్దు, చిన్న నీటి వనరులైన చెరువులను కాపాడే మిషన్ కాకతీయ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణాలతో స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటివరకు ఎవరూ చేయని విప్లవాత్మక పనులను రైతుల కోసం కేసీఆర్ చేశారు. రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన రాష్ట్రంగా తెలంగాణను కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటులో ప్రశంసించింది" కేటీఆర్.

## దావోస్ లో బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటీ

ఉత్పత్తులపై ప్రపంచ ఆవిష్కరణలను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. "1995లో ఐటీ, ఇప్పుడు 2025 లో ఏఐ. చాలా సంవత్సరాల తర్వాత బిల్ గేట్స్ ను కలవడం ఆనందంగా ఉంది" అని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. దావోస్ లోని మైక్రోసాఫ్ట్ కేఫ్ లో బిల్ గేట్స్ ను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కలిశారు. ఈ సమావేశంలో యూఎస్‌ఏ వెలుపల మైక్రోసాఫ్ట్ మొట్టమొదటి అభివృద్ధి కేంద్రం హైదరాబాద్‌ను ఐటీ పవర్‌హౌస్‌గా ఎలా మార్చిందనే దానిపై ఈ భేటీలో చర్చ జరిగిందని మంత్రి లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ కోసం తన దార్శనికతను. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను, రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి మద్దతు, సహకారాన్ని అందించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడిని అభ్యర్థించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న ప్రపంచ స్థాయి ఏఐ విశ్వవిద్యాలయం సలహా బోర్డులో చేరమని బిల్ గేట్స్‌ను ఆహ్వానించామన్నారు. దక్షిణ భారతదేశంలో బిల్ & మెలిందా గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్‌ను గేట్‌వేగా మార్చడాన్ని పరిగణించమని కోరామన్నారు. తమ అభ్యర్థనలపై బిగ్ గేట్స్ సానుకూలంగా స్పందించారన్నారు. ఏపీలో వారి అడుగుజాడలు త్వరలో చూడాలని ఎదురు చూస్తున్నానని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.

**గూగుల్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ**

గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్, గుగూల్ ఇంటర్నేషనల్ మేనేజర్ ఆంద్రీ నకాజాతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో టెక్నాలజీలో తాజా పురోగతులను, ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన అవకాశాలపై చర్చించారు. ఏపీలోని ప్రతిభావంతులైన యువతతో, టెక్ భవిష్యత్తును పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉన్నామని చంద్రబాబు అన్నారు.

## హైదరాబాద్‌లో కొత్తగా HCL టెక్ సెంటర్

రాష్ట్రంలో హెచ్సీఎల్ సేవల విస్తరణను ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్ గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసు కుందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్ ను ప్రారంభించాలని ఆహ్వానించారు. స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్ లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాలని హెచ్సీఎల్ టెక్ ప్రతినిధులను కోరారు. ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. 2007 నుంచే హెచ్సీఎల్ హైదరాబాద్ నుంచి ప్రపంచ వ్యాప్తంగా తమ క్లయింట్లకు సేవలను అందిస్తోంది. కొత్త కేంద్రంతో హైదరాబాద్ లో హెచ్సీఎల్ మొత్తం అయిదు సెంటర్లను విస్తరించనుంది.

# డాలర్ డ్రీమ్సేనా..?

**అమెరికా 47వ అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో అడుగు పెట్టిన డొనాల్డ్ ట్రంప్ తొలి రోజే పలు సంచలనాలకు తెరతీశారు. ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చినట్లుగా అక్రమ వలసలను అరికట్టడంతో పాటుగా పదుల సంఖ్యలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో అత్యంత ప్రధానమైనది 'జన్మతః పౌరసత్వం'పై వేటు.**




**ప్రపంచవ్యాప్తంగా 30కి పైగా దేశాలు ఇలా పౌరసత్వాన్ని ఇస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం ముగిసిన మూడేళ్ల తర్వాత 1868లో ఆమోదించిన 14వ రాజ్యాంగ సవరణతో ఈ హక్కు లభించిందశరణార్థులుగా వచ్చిన నల్లజాతివారిని బానిసలుగా చూసే దుష్ట సంప్రదాయానికి ముగింపు పలకడానికి ఇది వీలు కల్పించింది. ఇప్పుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో ఇది రద్దు కానుంది. ఈ ఉత్తర్వు 30 రోజుల తర్వాతినుంచి అమలులోకి రానుంది. అయితే చట్టబద్ధంగా ఇది అమలు కావడం అసాధ్యమని నిపుణులు అంటున్నారు. ట్రంప్ ఉత్తర్వులను న్యాయస్థానాలు రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించే అవకాశం ఉందిఅమెరికా సుప్రీంకోర్టు సైతం జన్మతః పౌరసత్వాన్ని సమర్థించింది. ఆ అవకాశాలు లేకపోలేదని ట్రంప్ కూడా చెప్పడం గమనార్హం.**

దాదాపు వందేళ్లుగా అనుసరిస్తూ వస్తున్న ఈ విధానానికి ట్రంప్ స్వస్తి పలికారు.అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతల చేపట్టిన వెంటనే అక్రమ వలసలపై డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన లక్షల మంది విదేశీయులను ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికాకు అక్రమంగా వచ్చినవారిని వెనక్కి పంపడం ఖాయమని ట్రంప్ చేసిన ప్రకటన వణికిస్తోంది. తాత్కాలిక వీసాలపై వచ్చినవారిదీ ఇదే పరిస్థితి. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న విదేశీ పౌరుల సంఖ్య దాదాపు 1.40 కోట్లు ఉంటుందని అంచనా. వీరిలో సుమారు 7.25 లక్షల మంది భారతీయులే. మెక్సికో, ఎల్ సాల్వెడార్ పౌరుల తర్వాతి స్థానం మనోళ్లదే.ఈ నిర్ణయం ప్ర భావం అమెరికాలో ఉంటున్న లక్షలాదిమంది భారతీయులపై తీవ్ర ప్రభా వం చూపించనుంది. అక్రమంగా అమెరికాలో ఉంటున్న వారితో పాటుగా విద్యార్థులు, టూరిస్టు, హెచ్ 1బీ లాంటి తాత్కాలిక వర్క్ వీసాలపై దే శంలో ఉంటున్న వారికి జన్మించే పిల్లలకు ఇకపై అమెరికా పౌరసత్వం ల భించదు. ఈ తరహా పౌరసత్వాన్ని ఏ దేశం కూడా ఇవ్వడం లేదని, తాముకూడా ఇచ్చేది లేదని ట్రంప్ స్పష్టం చేశారుతల్లిదండ్రుల్లో కనీసం ఒక్కరైనా అమెరికా పౌరసత్వం, శాశ్వత నివాసం, గ్రీన్‌కార్డు, అమెరికా మిలిటరీ సభ్యత్వం ఇలా ఏదైనా ఒక గుర్తింపు ఉంటేనే వారి పిల్లలకు పుట్టుకతో దే శ పౌరసత్వం ఇస్తామని తేల్చి చెప్పారు. అయితే అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం ఇస్తున్నట్లు ట్రంప్ చెప్పిన దాంట్లో నిజం లేదు. ప్రపంచవ్యాప్తంగా 30కి పైగా దేశాలు ఇలా పౌరసత్వాన్ని ఇస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం ముగిసిన మూడేళ్ల తర్వాత 1868లో ఆమోదించిన 14వ రాజ్యాంగ సవరణతో ఈ హక్కు లభించింద శరణార్థులుగా వచ్చిన నల్లజాతివారిని బానిసలుగా చూసే దుష్ట సంప్రదాయానికి ముగింపు పలకడానికి ఇది వీలు కల్పించింది. ఇప్పుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో ఇది రద్దు కానుంది. ఈ ఉత్తర్వు 30 రోజుల తర్వాతినుంచి అమలులోకి రానుంది. అయితే చట్టబద్ధంగా ఇది అమలు కావడం అసాధ్యమని నిపుణులు అంటున్నారు. ట్రంప్ ఉత్తర్వులను న్యాయస్థానాలు రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించే అవకాశం ఉంది అమెరికా సుప్రీంకోర్టు సైతం జన్మతః పౌరసత్వాన్ని సమర్థించింది. ఆ అవకాశాలు లేకపోలేదని ట్రంప్ కూడా చెప్పడం గమనార్హం. అంతేకాదు ఉత్తర్వు అమలుకు రాజ్యాంగ సవరణ అవసరం. అమెరికా పార్లమెంటులోని ఉభయ సభలు మూడింట రెండు వంతుల మెజారిటీతో సవరణను ఆమోదించాలి. ఇది సుదీర్ఘ ప్రక్రియ. మరోవైపు ట్రంప్ నిర్ణయాన్ని న్యాయస్థానాల్లో సవాలు చేసేందుకు హక్కుల సంఘాలు సిద్ధమవుతున్నాయి.

ఇదంతా అటుంచితే దీని ప్రభావం భారతీయులపై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. 2024 నాటికి అమెరికాలో దాదాపు 54లక్షల మంది భారతీయులు ఉన్నారు. దేశ జనాభాలో 1.47 శాతానికి ఇది సమానం. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టిన వారు కాగా, మిగతా వా రంతా వలస వచ్చిన వారే. అందులో ఎక్కువమంది హెచ్ 1బీ వీసా కింద వచ్చిన వారే.వాస్తవానికి అమెరికా వెళ్లిన భారతీయుల్లో చాలామంది తమ పిల్లలకు అమెరికా పౌరసత్వం పొందేందుకు 'బర్త్ టూరిజం'ను అంటే పిల్లలకు జన్మనివ్వడం కోసమే అమెరికాకు వెళ్లడాన్ని ఒక మార్గంగా ఎంచుకొంటున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. మెక్సికో, చైనాలాంటి దేశాల వారూ ఇదే పద్ధతి అనురిస్తున్నారు. అందులో కొంత వాస్తవం లేకపోలేదు. ఎందుకంటే గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా అది దక్కా లంటే ఏళ్ల తరబడి వేచిచూడాలి. అందుకే తమ పిల్లలకు, తద్వారా తమ కూ అమెరికా పౌరసత్వం దక్కేందుకు ఈ మార్గాన్ని ఎంచుకొంటున్నారు. ఇప్పటికే ఇలా అమెరికాలో పుట్టిన పిల్లలు వేల సంఖ్యలో ఉ న్నారు. వీరు కూడా అమెరికాలోనే ఉండాలంటే చదువుతో పాటుగా అన్ని విషయాల్లోను ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.అలాగని కుటుంబాలు వేరుపడడం కూడా సాధ్యం కాదు. స్వదేశానికి తిరిగి వెళ్లడం ఒక్కటే మార్గం. ట్రంప్ కోరుకొంటున్నది కూడా అదే. అయితే దేశంలోని అన్ని వ్యవస్థలపైనా దీని ప్రభావం పడుతుందనేది నిపుణులు హెచ్చరిస్తున్నారు.అక్రమ వలసలను అడ్డుకునేందుకు సరిహద్దుల్లో ఎమర్జెన్సీ విధించి.. మరిన్ని బలగాలను మోహరిస్తామని ట్రంప్ ప్రకటించారు. చట్టవిరుద్ధంగా నివసిస్తున్న విదేశీ పౌరులను అందర్నీ గుర్తించి.. వారిని తిరిగి వారి వారి దేశాలకు పంపించేందుకు ట్రంప్ యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం కూడా ట్రంప్ సర్కారుతో కలిసి పనిచేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ట్రంప్ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని మోదీ ప్రభుత్వం భావిస్తోందని.. తత్ఫలితంగా వాణిజ్య యుద్ధాన్ని నివారించేందుకు, ట్రంప్‌నకు సహకరించేందుకు ఇది ముందస్తు ఆలోచన అని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## చెత్త మరింత సమర్థవంతంగా సేకరణ



■ ఐటీసీ సంస్థ సహకారంతో ప్రారంభమైన SWM మిషన్ ప్రారంభోత్సవం

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఐటీసీ సంస్థ సహకారంతో ప్రారంభమైన SWM (Solid Waste Management) మిషన్ ప్రారంభోత్సవం పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దనసరీ అనసూయ సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని చెత్త నిర్వహణలో ఆధునిక పద్ధతులు అనుసరించాలి అని సూచించారు.

ఇంటింటి నుండి వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి, పునర్వినియోగం చేయగలిగే విధంగా వర్గీకరించడం అత్యవసరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## కొత్త పథకాల అమలుకు నేటి నుంచి గ్రామ, వార్డు సభలు

**జయభేరి, ఘట్కేసర్ :**

7, 8, 10, 11వార్డు, ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, B బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. కొత్త పథకాల అమలుకు నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు జరగనున్నాయి. ఈ నెల 24 వరకు సభలు నిర్వహించి, లబ్ధిదారుల ఎంపికకు తుది కసరత్తు జరగనుంది. సభల్లో కుటుంబ సభ్యులు, ఆధార్ తదితర వివరాలతో కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం గతంలో దరఖాస్తు చేసుకోని వారు సభల్లో ఇవ్వొచ్చని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహా 4 కొత్త పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. నేటి నుంచి గ్రామ, వార్డు సభలు :గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల కోసం నేటి నుంచి తుది కసరత్తు జరగనుంది. ఆ నాలుగు పథకాల అమలు ప్రక్రియలో భాగంగా ఈ రోజు నుంచి ఈ నెల 24 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారు. పంచాయతీల్లో గ్రామ సభలు, నగరాలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహిస్తారు. కొత్తగా దరఖాస్తులు : రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన దరఖాస్తులో పేర్కొన్న వారి నుంచి కుటుంబ సభ్యులు, ఆధార్, ఫోన్ నంబరు, కులం, చిరునామా వివరాలతో కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇప్పుడున్న కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడం కోసం గతంలో దరఖాస్తు చేసుకోకపోతే గ్రామ, వార్డు సభల్లో సమర్పించవచ్చని ప్రభుత్వం తెలిపింది.

**ఎకరానికి ఏటా రూ.12 వేలు :** రైతు భరోసా పథకంలో పంట పెట్టుబడి సాయం కోసం ఎకరానికి ఏటా రూ.12 వేలను రెండు విడతల్లో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంట వేసినా, వేయకున్నా సాగుయోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఐతే సాగు యోగ్యం కాని భూములకు పథకం వర్తించదని స్పష్టం చేసింది.

**రైతు భరోసా పథకం :** ఆ భూములను గుర్తించేందుకు వ్యవసాయ, రెవెన్యూ, నీటి పారుదల, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నాయి. ఇప్పటికే గుర్తించిన అర్హుల ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో వెల్లడించి అభ్యంతరాలు స్వీకరిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది రైతు భరోసా పథకానికి అర్హులైనట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోందని తెలిపారు.

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తాం

- తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మీడియా పాత్ర ఎంతో కీలకం
- ఘనంగా మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2025 డైరీ ఆవిష్కరణ
- మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్క



జయభేరి, మేడిపల్లి :

తెలంగాణ రాష్ట్రములోని జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవి కన్వెన్షన్ హాల్ లో జరిగిన మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇండ్లకు ప్రజాపాలన వచ్చాకా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. సమాజంలో నాలుగో స్థంభమైన మీడియాకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.



జర్నలిస్టుల ఆరోగ్య భద్రత గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ప్రెస్ అధ్యక్షుడు కల్కూరి ఎల్లయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శి గడ్డమిది బాల్ రాజు గౌడ్, డీ.వెంకట్ రాం రెడ్డి, బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఎన్ రాము యాదవ్, డైరీ కమిటీ కన్వీనర్ వి.సుందర్, కార్పొరేటర్లు, క్లబ్ కార్యవర్గ సభ్యులు జయభేరి రిపోర్టర్ మోతే రఘుపతి రెడ్డి, కొండ కింది సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బూస గణేష్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## అర్హులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకే ఈ వార్డు సభలు

- బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకనే దాడులు చేయిస్తున్నారు
- వర్గల్ మాజీ ఎంపిపి మోహన్

జయభేరి, వర్గల్, జనవరి 22 :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని వర్గల్ మాజీ ఎంపిపి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. వర్గల్ మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ అభివృద్ధి చేస్తున్నారని వారు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరాలు గడిచిన ప్రజలకు రేషన్ కార్డులు అందించకుండా వారిని మోసగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తుందని తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు.

## పజ్జన్న ను పరామర్శించిన కేటీఆర్




జయభేరి, సికింద్రాబాద్:

మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను టకార భస్తిలోని నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీలు కవిత, ఫరూక్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్ లతో కలిసి పరామర్శించారు. యోగ క్షేమాలు తెలుసుకున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## రాజకీయ లబ్ధి కోసమే ప్రజలను రెచ్చగొడుతున్న బిఆర్ఎస్

- ప్రభుత్వ పథకాల కోసం రోడ్లక్కిన దాఖలాలు లేవా
- చదువురాని నేతల మాటలు నమ్మొద్దు
- పథకాల అమలు అభివృద్ధి నిరంతర ప్రక్రియ
- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



జయభేరి, గజ్వేల్, జనవరి 22 :

సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అయితే చదువురాని నేతల మాటలు నమ్మి రెచ్చిపోవద్దని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆయన మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి పలు సమస్యలు రాగా, పదేండ్ల వ్యవధిలో కెసిఆర్ ను నమ్మి మోసపోయినట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయగా, ఆ డబ్బంతా వారి జేబుల్లోకి వెళ్లిందని తెలిపారు. గజ్వేల్ తో సంబంధంలేని ఇతర ప్రాంతాల నేతలు ఇక్కడ పెత్తనం చేయడంతో తీవ్రంగా నష్టపోయామని అన్నారు. అయితే పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేసే బాధ్యత తనపై ఉందని తెలిపారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తుండగా, ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా తదితర పథకాలు అర్హులకు చేర్చనున్నట్లు పేర్కొన్నారు. అలాగే జాబితాలలో లేని పేదలు తిరిగి తమ పేర్లు నమోదు చేయించుకోవచ్చని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతిక్షణం గజ్వేల్ ప్రజలకు తాను అందుబాటులో ఉండనుండగా, గతంలో జరిగిన తప్పిదాల ఫలితంగానే గజ్వేల్ లోని పేద వర్గాలకు డబల్ బెడ్ రూమ్ లు అందలేదని చెప్పారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పటికీ అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వకపోగా, ఆ తప్పిదాన్ని కొంతమంది సిగ్గులేని నేతలు తమపై నెట్టుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పథకాలను వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు.

## జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గణతంత్ర భారత్

- వాల్ పోస్టర్ విడుదల చేసిన రాష్ట్ర నాయకులు



జయభేరి, గజ్వేల్, జనవరి 22 :

75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26తేదీన తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గణతంత్ర భారత్ జాగృత భారత్ పేరిట హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో సెమినార్ జరిగే వాల్ పోస్టర్ ను బుధవారం గజ్వేల్ లోని ఎడ్యుకేషన్ హబ్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సెమినార్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేయనున్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడం, సవాళ్లు, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, మహిళా సాధికారత, మైనారిటీలు, బలహీన వర్గాలు, కులగణన వంటి మొత్తం 16అంశాలపై ఈ సెమినార్ లో చర్చించనున్నారు.భారత రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు, ఫలాలను మరింత విస్తృతంగా అన్ని వర్గాల ప్రజలకు దక్కేందుకు ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని, కాబట్టి ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సెమినార్ లో ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ జాగృతి పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకులు పసుల చరణ్, బండారి శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్ కుమార్, చెప్యాల రాజేశ్వరరావు, న్యాలపాల్లి కుమార్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతక్కను అడ్డుకున్న బీజేపీ నేతలు



జయభేరి, మేడ్చల్:

పీర్జాదిగూడ కార్పొరేషన్ లో మంత్రి సీతక్కకు నిరసన సెగ తగిలింది. జన వాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డును తొలగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక బీజేపీ నాయకులు రాము యాదవ్,పవన్ రెడ్డి లు నినాదాలు చేసారు. పోలీసులు వారిని అడ్డుకున్ని అక్కడినుంచి తరలించారు.



## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ గ్రామంలో 18 లక్ష రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి DGM సతీష్, AE సందీప్, BRS పార్టీ నాయకులు మహేష్ గౌడ్ శివ గౌడ్, చక్రపాణి BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



జయభేరి, కాప్రా :

కాప్రా డివిజన్ BRS పార్టీ యువ నాయకుడు, BLR చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కాప్రా డివిజన్ మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. నిరంతరం ప్రజా సేవలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## పేకాట స్థావరంపై దాడి



జయభేరి, వర్గల్, జనవరి 22:

బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివారులో వ్యవసాయ షెడ్డు వద్ద కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు బేగంపేట పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారు వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన మాసంపల్లి నరేష్ ,మాసంపల్లి అశోక్, కిచ్చుగారి స్వామి, కిచ్చుగారి రాజు, ఎర్రోళ్ల స్వామి నాగులపల్లి మాధవరెడ్డి పట్టుపడ్డారు. వారి వద్ద నుండి రూ. 10,680/ ఆరు మొబైల్ ఫోన్లను, మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



జయభేరి, పరకాల, జనవరి 22:

సంగెం మండలం మొండ్రాయి గ్రామ బిఆర్ఎస్ నాయకులు, యాదవ సంఘం అధ్యక్షులు చెవ్వ రవీందర్ తండ్రి చెవ్వ చిన్న స్వామి ఇటీవలే మృతిచెందగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



జయభేరి, పరకాల, జనవరి 22:

పరకాల మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కుల రాజు, అనిల్ గార్ల తల్లి గారైన చిక్కుల మల్లమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పెద్ద రాజన్న, ఉడుత శివ, మోతే రాజన్న, చికెన్ సెంటర్ రాజన్న, సూర ఐలయ్య, బోయిని సురేష్, చెన్న చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాడి

- కాంగ్రెస్ ది ప్రజాపాలన ప్రభుత్వం
- అర్హులందరికీ అన్ని పథకాలు అందిస్తాం
- ఏదైనా సమస్యలూ ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి
- ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తాం
- పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి పార్టీల కతీతంగా సహకరించాలి
- గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తుందన్న ప్రజలు

**జయభేరి, వర్గల్, జనవరి 22 :**



కాంగ్రెస్ ది ప్రజా పాలన ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమాని కి పాటుపడుతుంది అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతగల్ల రవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని. రేషన్ కార్డులు రానివారు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు వారి పేర్లు రాకుంటే అధికారులకు మరొక దరఖాస్తు ఫారాని నింపి ఇవ్వాలని చెప్పారు. ఎవరు కూడా బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అండగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన వారికి మోసం జరగదని అర్హులైన వారికి అన్ని పథకాలు అందించేలా కృషి చేస్తారని తెలిపారు. పథకాలకు సంబంధించి ఎవరి పేర్లు అయినా రాకుంటే కాంగ్రెస్ నాయకుల దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకురావాలని కోరారు. ప్రజల కోసం అందిస్తున్న మంచి పథకాలను అర్హులకు అందజేసేలా పార్టీలకతీతంగా నాయకులు కార్యకర్తలు పాల్గొనలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మంచి పథకాలు అందజేస్తున్నదని ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని హితువు పలికారు. మీ చల్లని దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు దీవించాలని మరో మూడు రోజుల పాటు దరఖాస్తు చేయనివారు మీ గ్రామ పంచాయతీలో నిర్వహించే గ్రామసభల్లో దరఖాస్తు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఆర్ఐ నాగరాజు, గ్రామ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి యాదగిరి, అనిత, సుశీల, గ్రామ నాయకులు, వెంకట్ ,తాజా మాజీ సర్పంచ్ మంజుల కృష్ణ, పార్టీ ప్రెసిడెంట్ కుమార్, ఉపాధ్యక్షుడు గౌడ్, రవి, కనకయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు,



## ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందిస్తాం

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**జయభేరి, జనవరి 23:**

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలంలో కొల్తూర్ గ్రామంలో బుధవారం ప్రభుత్వ పథకాలపై గ్రామ సభ ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని, ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అంతే కాకుండా గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు



**జయభేరి, పరవాడ:**

రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి పేర్కొన్నారు. పాడి రైతులందరూ ఈ పశువైద్య శిబిరాలలో నిర్వహించే పశువులకు,గొర్రెలకు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేబడుతున్న ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడిరైతులు వినియోగించుకొని తమ పాడిని అభివృద్ధి చేసుకోవాలని తమ సందేశాన్ని అందించారు. నక్కవానిపాలెం,చింతల గొర్లవానిపాలెం గ్రామాలలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో 247 పశువులకు నట్టలు నివారణకు మందులు త్రాగించి,వ్యాధి నిరోధక టీకాలు,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా .రామకృష్ణ కీర్తి,వాడ చీపురుపల్లి మరియు లంకెలపాలెం పశువైద్యులు డా.సురేష్ కుమార్,డా.అశ్విని ప్రపుల్లా,పశు సంవర్ధక శాఖ సహాయకులు బాలాజీ,భాస్కర్, పద్మ, నూకరత్నం, లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు.

## నిరూపయోగమైన చోట రహదారి నిర్మాణ పనులు విరమించుకోవాలి



**జయభేరి, పరవాడ:**

జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం గ్రామ శివారులో గల స్టీల్ ప్లాంట్ సరిహద్దులను ఆనుకొని ఎటువంటి నివాస గృహాలు లేని ప్రాంతానికి రోడ్డు మంజూరు చేస్తూ అధికారులు ఉత్వరులు ఇవ్వడం దానికి తొందరలోనే శంకుస్థాపన పనులు చేపట్టడానికి హడావిడి పనులు పట్ల గ్రామస్తులు తీవ్ర వ్యతిరేకత తెలియజేస్తున్నారు. దేశపాత్రునిపాలెం గ్రామంలో రోడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల అవసరాలను పక్కనపెట్టి జీవీఎంసీ అధికారులు ఎలాంటి నివాస గృహాలు లేని ప్రాంతంలో కేవలం స్మశానాలు ఉన్నాయని అటుగా రోడ్డు వేసే పనులకు శ్రీకారం చూడతుడడంతో గ్రామస్తులు దీని పై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నివాస గృహాలు లేని దగ్గర కాకుండా గ్రామ వీధులలో అవసరం ఉన్న ఏరియాలో, స్థానిక ప్రజలకు ఉపయోగపడే చోట ఈ రోడ్డును మంజూరు చేయాలని దీని పై స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును, 79వార్డు కార్పోరేటర్ రౌతు శ్రీనివాస్ దృష్టిసారించి ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని అధికారులను,నాయుకులను స్థానిక గ్రామ ప్రజలు కోరారు.

## గుండాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవములో ఎమ్మెల్యే



**జయభేరి, పరవాడ:**

పరవాడ గ్రామంలో బుధవారం జరిగిన రెడ్డి వారి గుండాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసే తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధ రావు, మండల జనసేనపార్టీ ఇంచార్జి పంచకర్ల ప్రసాద్ రావు, సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు, గ్రామ కూటమి నాయుకులు రెడ్డి శ్రీను, బొద్ధపు అయ్యాబాబు, పైలా రామచంద్ర రావు,గండి లక్ష్మి స్థానిక గ్రామ కూటమి నాయకులు, రెడ్డి వారి కుటుంబ సభ్యులు మరియు పరవాడ మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం

**జయభేరి, కుకునూర్పల్లి, జనవరి 22 :**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు "సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి ఆదేశానుసారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి మరియు ఎస్సీ మోర్చా మండల మండల అధ్యక్షులు ఏలేశ్వరం నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్ హాజరు కావడం జరిగింది వారు మాట్లాడుతూ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందని. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగ వర్తమానానికి మరియు భవిష్యత్ కు మార్గదర్శి నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మిచడమే అని అన్నారు,,ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు పాపగౌని సదానంద గౌడ్, రెడ్డమైన నాగరాజ్, దాసరి స్వామి, ఉపాధ్యక్షులు బోనాల రాజు, కూరేల్ల నాగేందర్ రెడ్డి, గట్టు అనిల్ వివిధ మోర్చా అధ్యక్షులు గుర్రాల స్వామి,తుడుం నాగజ్యోతి డాకురు స్వామి, మండల నాయకులు, కార్యకర్తలు,బుతు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## పల్లెపహాడ్ లో ప్రజా పాలన గ్రామసభ

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ముంపు గ్రామాలైన వారికి వర్తింప చేయాలి

**జయభేరి, గజ్వేల్, జనవరి 22 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన పల్లెపహాడ్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించినారు. ప్రజా పాలనలో నాలుగు పథకాలలో మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన వారికి మాత్రం ఇందిరమ్మ పథకం, న్యూ రేషన్ కార్డుకి సంబంధించిన లబ్ధిదారుల లిస్టు ను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన వారికి వర్తింప చేయాలని గ్రామస్తులు ఆందోళన చేశారు. ఎంపీవో చందన, ఏపీఎం శ్రీనివాస్, ఐ సి డి సి సూపర్వైజర్ శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌస్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామి, స్పెషల్ ఆఫీసర్ శెంకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వివరించారు. విడతల వారీగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని కోరారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ముంపు గ్రామాలైన భూమిలేని వారందరికీ అందే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతామని తెలిపారు. బుధవారం ప్రజాపాలన దరఖాస్తులు న్యూ రేషన్ కార్డ్, యాడింగ్, స్ప్లిట్టింగ్ మొత్తం 203 దరఖాస్తులు రాగా, ఇందిరమ్మ ఇండ్లు సంబంధించి దరఖాస్తులు మొత్తం 43 అప్లికేషన్స్ వచ్చినావని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నారాయణమ్మ, లక్ష్మి, ఆశ వర్కర్ కృష్ణవేణి, లక్ష్మీ, వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డుల కార్యక్రమంలో గుర్తింపు, సమర్థత



**జయభేరి, దేవరకొండ :**

2025 జనవరి 21న హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలోని బిర్లా ఆడిటోరియంలో ఒక ప్రతిష్ఠాత్మక సంఘటన జరిగింది, ఇందులో మార్షల్ ఆర్ట్స్ రంగంలో అద్భుతమైన విజ్ఞానం, సాధనలను గౌరవించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, శిహాన్ కేశవ్ గౌడ్ మల్లయిపారు. ఇది మార్షల్ ఆర్ట్స్ కళలో ముఖ్యమైన ఘట్టం గా నిలిచింది, ఎందుకంటే ఇందులో మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డులు మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డు, రైజింగ్ స్టార్ పురస్కార్ అవార్డు సొంతం చేసుకున్న పలువురు ప్రతిభావంతులైన వ్యక్తులు వారి కృషిని, అంకితభావాన్ని అంగీకరించి, ఆ రంగంలో చేసిన గొప్ప కృషిని గుర్తించడమయ్యింది. ఈ వేడుకలో పలువురు సీనియర్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు, ముఖ్య అతిథులుగా పాల్గొని అవార్డు గ్రహీతల కృషిని, అంకితభావాన్ని ప్రశంసించారు. ముఖ్య అతిథులుగా గి. సతీష్ మణోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, అలాగే చిత్కుల మహిపాల్ రెడ్డి అతిథి గా ఉన్నారు. ఈ అవార్డు కార్యక్రమంలో ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా నుండి ప్రతిభావంతులను గౌరవించటం జరిగింది. ఆ అకాడమీ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ తేజవత్ చైతన్య మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు అందుకున్నారు, ఇది ఆయన భారతదేశంలో మార్షల్ ఆర్ట్స్ వ్యాప్తికి చేసిన అంకితభావం, కృషిని గుర్తించటం. ఇంకా పలువురు ప్రతిభావంతులు ఇతర అవార్డులతో గౌరవించబడ్డారు. మునినీ అంజయ్య మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డు అందుకున్నారు,

ఇది వివిధ రంగాల్లో ఆయన ప్రతిభను, శ్రద్ధను గుర్తించటం. మదబోయిన్డా తేజ వర్షిణి పున్న శ్రీజన్, మాకం అఖిల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు పొందారు, వీరు వారి క్రమబద్ధమైన శిక్షణ మరియు ప్రతిభ కోసం గౌరవించబడ్డారు. బి. ఎశ్వరప్ప కూడా మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు అందుకున్నారు, ఇది ఆయన ఈ కళకు చేసిన గొప్ప కృషిని గుర్తించటం. ఈ అవార్డు కార్యక్రమం శిహాన్ కేశవ్ గౌడ్, సీనియర్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు ఉపాధ్యాయులతో నిర్వహించబడింది. వారు శిహాన్ రంగు గణేష్ గౌడ్, శిహాన్ సి. అమర్సింగ్ గౌడ్, మొహమ్మద్ ఖాజుద్దిన్ , సీనియర్ మాస్టర్ శిహాన్ గోపి గౌడ్, శిహాన్ గణేష్ నాయక్, డా. డి. రాము, కయోగీ డా. జి. షైందర్ (సాయి యాదవ్) ఒక గొప్ప మార్షల్ ఆర్ట్స్ ఉత్సవంగా మారింది, ఇందులో మాస్టర్లు, విద్యార్థులు అద్భుతంగా ఈ కళకు చేసిన కృషిని గౌరవించడం జరిగింది. అవార్డులు వ్యక్తిగత ప్రతిభను మాత్రమే కాకుండా, మార్షల్ ఆర్ట్స్ యొక్క ప్రధానమైన లక్షణాలు అయిన శాంతి, శక్తి, పాత్ర అభివృద్ధిలో సహకరించ గల అంగీకారాన్ని కూడా ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రతి ఒక్కరి మనస్సులో శాశ్వతమైన ముద్రను వేసింది, మార్షల్ ఆర్ట్స్ కళలో తమ ప్రయాణాన్ని అంకితభావం , సంకల్పంతో కొనసాగించాలని ప్రేరణను అందించింది. తద్వారా తదుపరి తరం మార్షల్ ఆర్ట్స్ రంగంలో తమ కృషి, సాధనలను పెంచడానికి ప్రేరణ పొందింది.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంపికలో అక్రమాలకు పాల్పడుతున్న గ్రామ సెక్రెటరీ

**జయభేరి, పాల్వంచ టౌన్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగ పురం ఇల్లం దుల పాడులో గ్రామ పంచాయితీ సెక్రటరీ ఇష్టానుసారంగా అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయకుండా కేవలం ధనవంతులకి మాత్రమే మంజూరు చేసిన ఘటన చోటు చేసుకుంది. బాధితులు గుగు లోత్ పద్మ, గుగు లోత్ శాంతి, ఇస్లా వత్ చిన్ని, మాలోత్ కమల, భూక్యా జాన్సి, భూక్యా దేవి, భూక్యా జ్యోతి,భానోత్ పద్మ, అజ్మీర బుజ్జి, మా లోత్ గణేష్,భూక్యా మంగి లాల్, యువత కలసి పాల్వంచ మండల కార్యాలయంలో పై అధికారులకు ఫిర్యాదు చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఫారెస్ట్ అడ్డంకులు తొలగించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్
- సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

**జయభేరి, టేకులపల్లి ::**

టేకులపల్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకలు అమలు కై నిర్వహించిన గ్రామ సభలో భాగంగా ఇందిరానగర్ గ్రామపంచాయతి గ్రామ సభ ఇల్లందు మున్సిపాలిటీలోని మార్కెట్ యర్డు నందు జరిగిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగాలంటే ఫారెస్ట్ అనుమతులు కావాలని చెప్పడం సరికాదని ఫారెస్ట్ అడ్డంకులు తొలగించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని సిపిఎం,వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఇందిరానగర్ గ్రామపంచాయతీ గ్రామ సభను పంచాయతీ పరిధిలో కాకుండా ఇల్లందు మున్సిపాలిటీ పరిధి అయినా మార్కెట్ యర్డు నందు నిర్వహించడం పై అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ విధంగా నిర్వహించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.గ్రామ సభ ప్రకటించిన విధంగా గ్రామపంచాయతీ వద్ద కాకుండా మున్సిపాలిటీలో నిర్వహిచడం పీసా చట్టాన్ని అగౌరపరచడం అని స్థలం లేదని పేరుతో ఈ విధంగా చేస్తే రేపు స్థలం లేదనే పేరుతో ఇందిరమ్మ ఇళ్ళు కూడా నిర్మిచడానికి కారణంగా మారుతుందని అన్నారు. ఉపాధి పనితో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి వ్యవసాయ కూలికి ఆత్మీయ భరోసాను వర్తింప చేయాలనీ కోరారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారికీ రేషన్ కార్డులు రాలేదని సర్వే జరిపి రేషన్ కార్డులను అర్హులైన వారికీ ఇచ్చే విధంగా చొరవ చూపాలని అన్నారు. పంచాయతీ పరిధిలో ఉన్నావారికి ఫారెస్ట్ అడ్డంకులు తొలగించి గ్రామపంచాయతీ ని ఫారెస్ట్ నుండి వేరు చేసి ప్లేన్ ఏరియాగా గ్రామ సభలో తీర్మానం చేయాలనీ కోరిన అధికారులు పట్టించుకోలేదని తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ ఖిలా పార్క్ సందర్శన

జయభేరి, దేవరకొండ :



దేవరకొండ లోని చారిత్రాత్మకమైన చరిత్ర కలిగిన ఖిల్లా ప్రాంతం లోని పార్కును సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతోటి నాటి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక దృష్టి సారించి దేవరకొండలో పార్క్ ఏర్పాటు కోసం ఆనాటి జిల్లా మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి సహకారంతోటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ చెరువతో ఐదు కోట్ల రూపాయలతో పార్కును 2021వ సంవత్సరంలో శాంక్షన్ చేయించి పనులు చేయించడం జరిగింది కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మా ఆధ్వర్యంలోనే ఖిల్లా పార్కును అభివృద్ధి చేసినమని అసత్యాలు పలకడం తగ్గదని అని అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ.. దేవరకొండ వెనుకబడిన ప్రాంతము దేవరకొండ ఖిల్లా దుర్గానికి ఎంతో ప్రాచిన చరిత్రాత్మకమైన ప్రాంతము ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సౌద్దేశంతోటి నాటి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఎంతో కృషి పట్టుదలతో నాటి మంత్రులు జగదీశ్వర్ రెడ్డి సహకారంతో మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో కచ్చితంగా దేవరకొండ ప్రాంతాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని వెంటనే ఐదు కోట్ల రూపాయలు పార్క్ కోసం కేటాయించి పార్కును నిర్మిస్తే 95% పనులు పూర్తి చేసుకున్న పార్కు ఎలక్షన్ కోడ్ రావడంతో ఆనాడు ప్రారంభించుకోలేక పోయాం అనంతరం జరిగిన పరిమాణాలతో ప్రభుత్వ మారిపోవడంతోటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ పార్కు మేమే సాంక్షన్ చేసిన మేమే అభివృద్ధి చేసినం మని అబద్ధపు మాటలతో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆనాడు రవీంద్ర కుమార్ చేరువతోటి వారి కృషి తోటి పార్కు అభివృద్ధి జరిగిందని దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడం తోటి ఇవాళ మేమే చేసినామని అనడం మీ ప్రభుత్వానికి తగదని ఈ ప్రభుత్వం తీరు ఎట్లా ఉందని అంటే బర్రె ఎక్కడ కడితేనేమి మా దొడ్లో ఈనితే చాలు అన్న చందంగా వీరి పరిస్థితి ఏర్పడదని ప్రజా ప్రభుత్వమంటూ ప్రజలపైనే భారం మోపుతూ ప్రజల్ని అష్ట కష్టాలు పెడుతున్నటువంటి ప్రభుత్వం వీళ్ళదని వెంటనే వారి తప్పుడు తెలుసుకొని ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని చేయకుండా ఉండాలని ఆనాడు రవీంద్ర కుమార్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు శంకుస్థాపన చేసినటువంటి శిలా పథకాన్ని పలగొట్టి వారే చేసినట్టు పెట్టుకోవడం ఎంతో సిగ్గుచేటు అని వెంటనే శంకుస్థాపన చేసిన శిలా పథకాన్ని అక్కడ పెట్టాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లగాసు సత్యనారాయణ, పల్ల లోహిత్ రెడ్డి, ఖాదర్ బాబా, చిత్రం యేశోభ్, జానీ బాబా, చంద్ర మౌళి (CM), పోట్ట మురళి, బాబా, పోట్ల మధు, హసన్ బాబా, మహమ్మద్ నజీర్, అప్రోజ్, లక్ష్మణ్, జమీర్ తరి గోవర్ధన్, శ్రీను, జగ్గు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు పిల్లలలో శారీరక ఎదుగుదలకు దోహదపడతాయి

- అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పి మౌనిక ఖేల్ మేల్ క్రీడా కార్యక్రమాలకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో బుధవారం అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పి మౌనిక ఖేల్ మేల్ క్రీడా కార్యక్రమాలకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆటపాటలతో చదువు యొక్క ప్రాముఖ్యత ఎలా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు. జీవిత అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు పిల్లలలో శారీరక ఎదుగుదలను, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ మొహమ్మద్ అన్వర్ హుస్సేన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టీసీ డిపోలో బుధవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి హాజరై మాట్లాడుతూ.. దేవరకొండ ఆర్టీసీ డిపో ఎంతో చరిత్ర కలిగిన డిపో అని, ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా కృషిచేసి సంక్రాంతి పండుగ, ఇతర పండుగల సందర్భంలో ప్రథమ స్థానంలో నిలిపారని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఇక ముందు కూడా ఇదే స్పూర్తితో ముందుకు సాగాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆదర్శ ఉద్యోగులుగా ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహకాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుడిపల్లి గ్రామ సభ రచ్చ రచ్చ

- కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక్క నాయకుడికే మూడు ఇళ్లు ఇస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళన



జయభేరి, గుడిపల్లి :

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గుడిపెల్లి మండల కేంద్రంలో చేపట్టిన గ్రామసభ గ్రామస్తుల ఆందోళనతో రసభసగా మారింది. గ్రామానికి చెందిన దళితులకు ఇల్లు లేని వారే ఉన్నారని, వారికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అధికారుల ప్రకటించిన లబ్ధిదారుల పేర్లు పోవడంతో పెద్ద ఎత్తున ఆందోళన దిగారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులకి ఇల్లు తో పాటు ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తున్నట్లు గ్రామస్తులు రసాభాస చేశారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



జయభేరి, చందంపేట :

చందంపేటమండలం మురుపునూతల గ్రామంలో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేస్తున్నాడని, అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోకసాని మన్మథ రెడ్డి, దామోదర్ రెడ్డి, సంకెపల్లి వీరారెడ్డి, రామకృష్ణ, నిరంజన్, కిరణ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలో అధికారులపై విరుచుకుపడ్డ గ్రామ ప్రజలు

- ఉన్న వారికే కానీ లేనివారికి న్యాయం జరగట్లేదని ప్రశ్నించిన గ్రామ ప్రజలు
- అందరికీ న్యాయం జరిగేలాగా కృషి చేస్తామన్న ఎమ్మార్వో సరిత

జయభేరి, సూర్యాపేట

రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన గ్రామ సభలు కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగా మండలం లోని రత్నవరం గ్రామ సభ కార్యక్రమం నిర్వహించగా గ్రామంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డ్స్ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేర్లను అధికారులు చదవగా అదే గ్రామానికి చెందిన అర్హులైన వారి పేర్లు లిస్టులో రాలేదని, అన్ని ఉన్న వారికే లిస్టులో పేర్లు రాస్తున్నారని గ్రామ సభలో ప్రజలు అధికారులపై విరుచుకుపడ్డారు అధికారులు సర్వే చేయకుండా ఏరకంగా లిస్టులో ఉన్నవారి పేర్లు నమోదు చేశారని ప్రశ్నించారు. దీనిపై ఎమ్మార్వో గ్రామ ప్రజలకు పూర్తి వివరణ తెలియజేశారు ఇప్పుడున్న లీస్ట్ పరిమితం కాదని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. అదేవిధంగా దరఖాస్తులు చేసిన ప్రతి ఒక్కరి పేరు ఆన్లైన్లో నమోదు చేస్తామని లిస్టులో పేర్లు రానివారు ఎవరు బాధపడొద్దని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలాగా కృషి చేస్తామని అన్నారు అలానే అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీను, ఎస్సై అజయ్ కుమార్ ఏపీఎం రామలక్ష్మి, ఏఈఓ మౌనిక, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న తాసిల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్

జయభేరి, సంగారెడ్డి జిల్లా :

సంగారెడ్డి జిల్లా కంగిటి మండల్ దామరగిద్ద పీఎం గ్రామంలో స్థానిక గ్రామ సచివాలయంలో ప్రజాపాలన గ్రామసభ బుధవారం నిర్వహించారు ప్రజా పాలన గ్రామసభ పంచాయతీ కార్యదర్శి గ్రామసభ ప్రత్యేక అధికారి అబ్దుల్ నజీమ్ ఖాన్ మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలను అర్హులైన వారికి అందించే కొరకే ప్రజలను గ్రామసభలు నిర్వహించడం జరిగింది ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను నిజమైన అర్హత లబ్దిదారులకు అందించాలని నిరుద్దేశంతో గ్రామసభ నిర్వహించనున్నారు. సభలో పలువురు గ్రామస్తులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పర్వతలేని వారి పేర్ల జాబితాలో రావడంతో గ్రామస్తులు గ్రామసభ అధికారులు ప్రశ్నించారు. నిజమైన అర్హులకు ప్రతి పథకాన్ని అందించాలని గ్రామ యోజన సంఘం నాయకులు గ్రామస్తులు అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్ కార్యదర్శి శ్రీనివాసరావు ఏఈఓ గీత ప్రధాన ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మనోహరావు పాటిల్, మారుతి రావు, పటేల్, జైపాల్, జ్ఞానేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- కోరుట్లలో ప్రజా పాలన-గ్రామసభ

జయభేరి, చందంపేట :



చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలనలో భాగంగా చేపడుతున్న గ్రామ సభలో భాగంగా కోరుట్ల గ్రామసభలో నాలుగు గ్యారంటీలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలను అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు. పేర్లు నమోదు కానీ అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు ఫారం నింపి పంచాయతీ అధికారులకు అందజేయాలని సూచించారు. పంచాయతీ సెక్రెటరీ స్వామి, ఏపీవో యాదయ్య, ఏఈఓ ఉమేరా స్పెషల్ ఆఫీసర్ అంజమ్మ, జూనియర్ అసిస్టెంట్ రాము, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోలగోని వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, గణేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



- ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ గ్రూపులో వెంటనే చేర్చాలి
- బీసీల రిజర్వేషన్ తేల్చిన తర్వాత స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి
- స్థానిక ఎన్నికల్లో ముదిరాజులకు ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలి
- ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర లో శివ రామచంద్రన్ ముదిరాజ్ డిమాండ్

జయభేరి, పెబ్బేరు వనపర్తి జిల్లా:

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను ఐక్యమత్యంతో ఉంచడానికి రాజకీయంగా ఎదగడానికి సంఘటన సంగీతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర మొత్తం శివ రామచంద్ర ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర లో బాగంగా బుధవారం పెబ్బేరుకు చేరుకున్న యాత్ర సభ్యులను స్థానిక ముదిరాజ్ సంఘాల జిల్లా ముఖ్య నాయకులు స్వాగతం పలికారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూల మాలలు వేసిన అనంతరం శివ రామచంద్రన్ ముదిరాజ్ మాట్లడుతూ జరిగిన సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్దానం చేసిన విధంగా ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయినటు వంటి బిసిడి నుండి బిసి ఏ లోకి మార్చి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగానే బీసీ రిజర్వేషన్లు చేసిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించాలని తెలిపారు. రిజర్వేషన్ ధమాక పద్ధతిపై బీసీ వర్గాలలో నష్టపోవడం జరుగుతుందని బీసీలకు రిజర్వేషన్ శాతాన్ని ప్రకటించి తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణాలో దాదాపు 60 లక్షలకు పైగా ఉన్నా ముదురాజులకు ప్రత్యేక రిజర్వేషన్లు వర్తింప చేసేటట్లు రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉండటం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను , సామాజిక వెనకబాటు, రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెప్తూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నామని దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు.

తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి, వర్ధంతిలను వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేయటం జరిగింది. యాత్రకు బీఎస్పీ నాయకులు సత్యం సాగర్ సంఘీభావం తెలిపారు. బస్ యాత్రకు సహకరించిన కుల పెద్దలు వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోనెల బాలస్వామి, గోనెల సహదేవుడు పెద్ద కురుమూర్తి సోప్పరి బీచుపల్లి. గోడుగు శాంతన్న, సంగనమోని శ్రీనివాసులు, చింతకాయల భీముడు, చింతకాయల కర్రెన్న ,గొడుగు బాను, కటికల వినోద్, గోనెల గణేష్, గోనెల అరవింద్, చింతకాయల సురేష్ జజ్జల సాయి, కటికల శరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డియారం గ్రామంలో గ్రామ సభ

జయభేరి, మెదక్ :

మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చిన్నారెడ్డి హాజరైనారు ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు నాలుగు పథకాలు అమలుపరుస్తున్నది. ఈ పథకాలను అర్హులైన వారిని ఈ సభలో ప్రవేశపెట్టడం జరుగుతుంది.

ఎవరైనా అభ్యంతరాలు ఉంటే తక్షణమే మాకు చెప్పవచ్చు మేము తగు చర్యలు తీసుకుంటాము, రేషన్ కార్డు రానివారు ఉంటే ఇప్పుడు ఫారం నింపి మీ సెక్రటరీకి ఇస్తే హరత ఉంటే తప్పనిసరిగా నూతన కార్డు మంజూరు చేయడం జరుగుతుంది.

ఇలాగే మిగతా పథకాలు వాటి గురించి కూడా అప్లికేషన్ ఇస్తే మేము పరిశీలన చేసి అర్హత ఉంటే తప్పనిసరి మంజూరు చేయిస్తాం అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐ జై భారత్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ భార్గవి, విలేజ్ సెక్రటరీ విజయపాల్ రెడ్డి అంగన్వాడి టీచర్లు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## చెట్లు కాలి.. ఆ రైతుకు 30 లక్షల నష్టం

జయభేరి, మడకశిర :

శ్రీ సత్యసాయి జిల్లా మధ్యాహ్నం 3.00 గంటల సమయం లో గుర్తు తెలియని వ్యక్తులు మడకశిర కు చెందిన కౌలు రైతు అశ్వర్థ నారాయణ కు చెందిన దానిమ్మ పంటకు నిప్పు పెట్టడం జరిగినది. దాదాపు 2500 చెట్లు కాలి బూడిద అయినాయి. దాదాపు ఆ రైతుకు 30 లక్షల నష్టం వాటిల్లి నట్టు కౌలు రైతు అశ్వర్థ నారాయణ పేర్కొనడం జరిగింది. తనకు దయ చేసి తక్షణమే సహాయము చేయాలని కూటమి ప్రభుత్వాన్ని వేడుకోవడం జరిగింది.


## గుత్తిలో సుభాష్ చంద్రబోస్ విగ్రహంకు ఇనుప మెట్ల వేదిక ఏర్పాటు



జయభేరి, గుత్తి మండలం :

అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం నందు జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతున్నది. సుభాష్ చంద్రబోస్ విగ్రహం కు పూలమాలలు వేయడానికి మెటికలు లేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని గమనించినటువంటి గుత్తి రైల్వే లోకో షెడ్ నందు ఉన్నటువంటి సీనియర్ సెక్షన్ ఇంజనీర్ బి సుభాష్ బాబు, రైల్వే సిబ్బంది ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం కు ఇనుప మెట్ల వేదిక ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా సుభాష్ బాబు మాట్లాడుతూ.. మహోన్నతమైన వ్యక్తులను వారి యొక్క త్యాగాలను మనం ఎప్పుడూ మర్చిపోకుండా వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అందులో భాగంగానే నా వంతు కృషిగా ఇనుపమెటికలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశం కల్పించినటువంటి భగత్ సింగ్ బోస్ కమిటీ సభ్యులకు మున్సిపల్ కమిషనర్ కి మున్సిపల్ సిబ్బందికి రైల్వే అధికారులకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ కమిటీ సభ్యులు ప్రజలు సంతోషం వ్యక్తపరచడం జరిగినది.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



జయభేరి, శర్మాస్ వలి :

యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో వెన్నుపూస రామాంజనేయులు రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య వెన్నుపూస నాగ సునీత, కుమారుడు హరినాథ్ రెడ్డి, కుమార్తె తన్మయి వీరి కుటుంబము అగాపే ఆశ్రమాన్ని ప్రేమించి మొదటి వర్ధంతి కి కూడా ఆశ్రమంలో అన్నదానం చేశారు. అలాగే 2వ వర్ధంతిని కూడా ఆశ్రమంలో చేయాలని, భోజనాలు ఏర్పాటు చేయించి, అగాపే ఆశ్రమంలో వారందరికీ అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమం లోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

■ తాడిపత్రి ఎమ్మెల్యే



జయభేరి, శర్మాస్ వలి :

గ్రామ సభల్లో అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి అన్నారు యాడికి మండల పరిధిలోని నగరూరు, రామరాజు పల్లి, తుట్రాళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది , కోడూరు నీలకంఠ, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మరియు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

■ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరీ

జయభేరి, చౌటకూర్ :




అర్హులందరికీ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు. జిల్లాలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం చౌటకూర్ మండలం బద్రిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభిచనునట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరూ కూడా మళ్ళీ గ్రామ సభలో లేదా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని సూచించారు. గ్రామసభలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయని, ఇదొక నిరంతర ప్రక్రియ అని గ్రామస్తులకు తెలిపారు. ప్రజలు ఈ సభలను ఉపయోగించుకుని తమ అర్హతను నిర్ధారించి, పథకాల లబ్ధి పొందాలని సూచించారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజికఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు . ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను వార్డు,గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామ, వార్డు సభలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల పేర్లు లిస్ట్ లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, గ్రామ, వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని,సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామసభల తరువాత కూడా తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం డిమాండ్ కు సీఎంతో చెక్

జయభేరి, తిరుపతి, జనవరి 22:



టీడీపీ లోకేష్ డిప్యూటీ సీఎం చేయాలన్న స్లోగన్ బలంగా వినిపించింది. భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అయితే.. డిప్యూటీ సీఎం కాదు.. ఏకంగా ముఖ్యమంత్రి పదవికి లోకేష్ అర్హుడు అంటూ సంచలన ఆరోపణలు చేశారు. అది కూడా సీఎం చంద్రబాబు ఎదుట అలా అనడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రత్యేక ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇకముందు ఇలాంటి ప్రకటనలు వద్దు అంటూ పార్టీ శ్రేణులకు ఆదేశాలు ఇచ్చే దాకా పరిస్థితి వచ్చింది. తొలుత మహాసేన రాజేష్ ఈ తేనె తుట్టను కదిపారు. డిప్యూటీ సీఎం పోస్టుకు లోకేష్ అర్హుడు అంటూ వ్యాఖ్యానించారు. అవి క్రమేపీ విస్తరించాయి. రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, బుద్దా వెంకన్న, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం వర్మ తదితరులు లోకేష్ ను డిప్యూటీ సీఎం పదవికి ఎంపిక చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. చివరకు అనంతపురంలో సీఎం చంద్రబాబు ఎదుటే సీనియర్ నేత కాల్వ శ్రీనివాసులు సైతం డిమాండ్ చేయడం విశేషం. అయితే ఉన్నట్టుండి టిడిపి హై కమాండ్ దీనిపై స్పందించి ప్రచారానికి బ్రేక్ చేసింది. అయితే తెలుగుదేశం పార్టీ ఈ విషయంలో ఎందుకు వెనక్కి తగ్గింది అన్నది ఇప్పుడు చర్చ.రాష్ట్రంలో మూడు పార్టీలు ఉమ్మడిగా ముందుకు వెళుతున్నాయి. కూటమి దశాబ్ద కాలం పాటు కొనసాగాలని భావిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో కూటమి కట్టక ముందే ఒక ఒప్పందానికి వచ్చాయి. కూటమి అధికారంలోకి వస్తే చంద్రబాబు సీఎం కావాలని, పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలని, మిగతా నేతలకు ఇతర పదవులు పంపకాలు చేసుకోవాలని అప్పట్లో నిర్ణయించారు. పవన్ కళ్యాణ్ కు ఏకైక డిప్యూటీ సీఎం హోదా ఇస్తేనే గౌరవం అని అంతా ఏకాభిప్రాయానికి వచ్చారు.

అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కాకమునుపే లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న డిమాండ్ తెరపైకి రావడం విశేషం. కేవలం లోకేష్ టీం గా భావించే నేతలే ఈ తరహా వ్యాఖ్యానాలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.వాస్తవానికి తెలుగుదేశం పార్టీలో ఇప్పుడు సుప్రీం లోకేష్ ఎవరు అంగీకరించినా.. అంగీకరించకపోయినా ఇది వాస్తవం. అయితే తెలుగుదేశం పార్టీ పరంగా లోకేష్ ముందంజలో ఉండాలని కోరుకోవడం తప్పులేదు. పైగా నామినేటెడ్ పదవుల పంపకాలు జరుగుతున్న ఇటువంటి సమయంలో.. లోకేష్ ప్రాపకం కోసం ఇలా మాట్లాడిన నేతలు ఉన్నారు. కానీ ఒకేసారి ఒక వ్యూహం ప్రకారం నేతలంతా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని కోరడం మాత్రం.. తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానాలు పెరిగాయి. సాధారణంగా టిడిపి అనుకూల మీడియా స్ట్రాటజీ ఒకలా ఉంటుంది. ఇప్పుడు డిప్యూటీ సీఎం చేయాలన్న ప్రతిపాదన కూడా అనుకూల మీడియా నుంచి వచ్చింది. సానుకూలత వస్తే ఒకలా.. లేకుంటే మరోలా వెళ్లడం టిడిపి స్ట్రాటజీ కూడా. లోకేష్ కు డిప్యూటీ సీఎం హోదా విషయంలో కూడా అదే జరిగి ఉంటుందన్న అనుమానాలు ఉన్నాయి. అయితే లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న ప్రచారంపై వ్యతిరేకత ఎక్కడి నుంచి వచ్చింది అన్నది ప్రశ్న. ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరు. లోకేష్ తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. మంగళగిరిలో భారీ మెజారిటీతో గెలిచారు. మంత్రిగా కూడా మంచి మార్కులు పడ్డాయి. ఆయన విషయంలో ఎవరికీ అభ్యంతరాలు ఉంటాయి. జనసేన తో పాటు పవన్ కళ్యాణ్ కు మాత్రమే ఉంటాయి అన్నది ఒక అనుమానం. వాస్తవానికి డిప్యూటీ సీఎం అనేది గౌరవం మాత్రమే. టిడిపి హయాంలో ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండేవారు. వైసిపి హయాంలో అయితే ఏకంగా ఐదుగురిని నియమించారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాతే ఆ పదవికి ఎంతో కొంత గౌరవం పెరిగింది. చంద్రబాబు తర్వాత అంతటి ఇమేజ్ పొందగలుగుతున్నారు పవన్. అందుకే ఆ గౌరవం కోసం పరితపిస్తున్నారు తెలుగుదేశం నేతలు. అయితే ఇన్ని రోజులు సైలెంట్ గా ఉన్న పవన్.. తిరుపతి నేత కిరణ్ రాయల్ తో కౌంటర్ ఇప్పించినట్లు ప్రచారం నడుస్తోంది. లోకేష్ డిప్యూటీ సీఎం కావాలని టిడిపి నేతలు ఎలా కోరుకుంటున్నారో.. అలాగే జనసేన నాయకులు కూడా పవన్ కళ్యాణ్ సీఎం కావాలని కోరుకుంటున్నారని కిరణ్ రాయల్ చేసిన కామెంట్స్ సంచలనం రేపాయి. అయితే కిరణ్ రాయల్ ప్రకటన నేపథ్యంలోనే తెలుగుదేశం పార్టీ.. లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలన్న ప్రకటనలను మానుకోవాలని సూచించడం విశేషం. ఈ విషయంలో టిడిపి ఎలా వెనక్కి తగ్గడం వెనుక పవన్ ప్లాన్ సక్సెస్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.




# మళ్లీ ఒక ఏడాది బీఈ డీ కోర్సు

■ నాలుగేళ్ల డిగ్రీ లేదా రెండు సంవత్సరాల పీజీ వారు అర్హులు

జయభేరి, తొర్రూరు :

న్యూఢిల్లీ, మళ్లీ ఒక ఏడాది బీఈడీ కోర్సును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయని జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్సీ టీఈ) ప్రకటించింది. కేంద్ర విద్యా శాఖకు ఇందుకు సంబంధించిన నిబంధనల డ్రాఫ్ట్ ను సమర్పించనున్నట్లు ఎన్సీటీఈ చైర్మన్ పంకజ్ అరోరా, వెల్లడించారు. 2014లో ఈ బీఈడీ, తొమ్మిది, నేలల కోర్సును రద్దు చేయగా, అప్పటి నుండి దాదాపు పది సంవత్సరాలు, బీఈడీ, రెండు సంవత్సరాల కోర్స్ నడపబడింది, ఇప్పుడు మళ్లీ, జాతీయ విద్యా విధానంలో చేసిన సిఫార్సుల మేరకు, ఒక సంవత్సర కోర్సును మళ్లీ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తిచేసిన లేదా రెండేళ్ల మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులే ఈ కోర్సు చేయవచ్చని అరోరా వెల్లడించారు. మూడేళ్ల డిగ్రీ చేసినవారు ఈ కోర్సు చేసేం దుకు వీల్లేదు. ఆ అభ్యర్థులు రెండేళ్ల బీఈడీ కోర్సులో చేరాల్సి ఉంటుంది. ఒక ఏడాది బీఈడీ కోర్సు సహా పలు ఇతర కోర్సులకు సంబంధించిన నిబంధనలను ఖరారు చేసేందుకు 8 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశాం అని తెలిపారు.

# వార్డు సభలను సద్వినియోగం చేసుకొని అర్హులందరు సంక్షేమ పథకాలు పొందాలి

■ నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

జయభేరి, మేడ్చల్:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 26 నుండి ప్రారంభించే సంక్షేమ పథకాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల గురించి మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 7,8,9, 10,11, 12 వార్డులో వార్డు సభలు ఏర్పాటు చేసారు.12 వ వార్డులో జరిగిన వార్డుసభలో ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరారు.వార్డుల వారీగా అర్హుల జాబితా పై అభ్యంతరాలు గురించి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జాబితాలో పేరు రాని వారు వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈవార్డు సభకు 12వ వార్డు కౌన్సిలర్ మోకురేణుకా జగన్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు, కమిషనర్ భాస్కర్ రెడ్డి, మేనేజర్ చంద్ర శేఖర్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామసభ ప్రజా పాలన విజయవంతం కౌన్సిలర్ ర్రహీం

జయభేరి, గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం పరిధిలోని పదో వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన రెండో దఫా గ్రామ సభ ప్రజాపాలన సందర్భంగా బుధవారం రోజున పదో వార్డులో విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సహకరించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పదో వార్డ్ కౌన్సిలర్ ఎంఏ రహీం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే మొదటిది దెబ్బగా 6 గ్యారంటీల ప్రజా పథకాలను చేపడుతున్న శుభ సందర్భంగా అందులో భాగంగా ఎవరైనా పలు రకాలకారణంగా తప్పిపోయిన వారు రెండో దఫా దరఖాస్తు అవకాశం ఇచ్చిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# అందాల ఆరబోతతో యువతకు చెమటలు..


ఒకప్పుడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్.. ప్రతి ఒక్కరికి సుపరిచితమే. ఈ ముద్దుగుమ్మ గత కొన్నేళ్లుగా తెలుగులో ఏ ఒక్క సినిమాలో కూడా నటించలేదు. కానీ బాలీవుడ్లో అడుగులు వేసి అక్కడ ప్రముఖ నిర్మాత జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. రకుల్ ప్రీత్ సింగ్ గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. అయితే తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగా అభిమానులు రకరకాల కామెంట్లతో కామెంట్ బాక్స్ నింపేస్తూ వైరల్ చేస్తున్నారు.



# ఒక్క సినిమాతో పాన్ ఇండియాను షేక్ చేసింది..

సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి నటిగా అడుగుపెట్టింది. ప్రస్తుతం ఇండస్ట్రీలో భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్న బ్యూటీస్ లో ఆ అమ్మడు ఒకరు. చిన్నవయసులోనే కోట్ల రూపాయిలను సంపాదించింది. అలాగే సోషల్ మీడియాలో నిత్యం గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నెటిజన్స్ మతిపోగొట్టేస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ వయసు 27 సంవత్సరాలు. కానీ కోట్ల కొద్దీ ఆస్తిపాస్తులు కూడబెట్టింది. చాలా కాలంగా హిట్స్ లేక సతమతం అయిన ఈ వయ్యారి గతేడాగి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకుంది. దీంతో ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. ఒకే ఒక్క సినిమాతో ఏకంగా ఇండస్ట్రీని షేక్ చేసింది. ఇంతకు ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్.

ప్రస్తుతం పాన్ ఇండియా లెవల్లో ఓరేంజ్ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్న ముద్దుగుమ్మ. హిందీలో విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. నటిగా అద్భుతమైన నటనకు ప్రశంసలు అందుకున్న జాన్వీకి సరైన బ్రేక్ రాలేదు. గతేడాది యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సూపర్ హిట్ కావడంతో ఈ అమ్మడు క్రేజ్ ఊహించని రేంజ్ లో మారిపోయింది. దీంతో తెలుగులో మరిన్ని ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తుంది. అలాగే దేవర పార్ట్ 2లో నటిస్తుంది. దేవర సినిమా తర్వాత జాన్వీ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. 27 ఏళ్ల వయసులోనే కోట్ల ఆస్తిని కూడబెట్టింది. తల్లి స్టార్ హీరోయిన్, తండ్రి బడా నిర్మాత అయినా కూడా జాన్వీ సొంతంగా సంపాదిస్తూ కోట్లు సంపాదించింది. కొన్ని రోజుల క్రితం ఓ ఖరీదైన బంగ్లాను కొనుగోలు చేసింది. అలాగే ఈ అమ్మడి దగ్గర కాస్ట్లీ కార్లు ఉన్నాయి. అలాగే సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు వెర్రెక్కిస్తుంది.



# ఛత్రపతి శంభాజీగా విక్కీ కౌశల్.. గూస్‌బంప్స్ తెప్పిస్తున్న 'ఛావా' ట్రైలర్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ఛావా. నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఛత్రపతి శివాజీ మహరాజ్ మరణానంతరం మరాఠా సామ్రాజ్యానికి రాజుగా నియమితులవుతాడు శివాజీ కుమారుడు శంభాజీ మహరాజ్. అయితే శంభాజీని చంపి మరాఠాను దక్కించుకోవాలని చూస్తాడు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు. ఈ క్రమంలోనే ఏం జరిగింది అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. చాలా రోజుల తర్వాత బాలీవుడ్ నుంచి హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com